ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మన సాయుధ దళాలను బలోపేతం చేసేందుకు, సముద్ర సామర్థ్యాలు పెంచేందుకు విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు.
2. సోమవారం నాడు ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ప్రవేశపెడతామని పార్లమెంటరే వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.
3. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలు ఈరోజు ఆయనకు నివాళి అర్పిస్తున్నారు.
4. మహిళల Asian Hockey Champions Trophy పోటీలో ఈరోజు భారత్, చైనాతో ఫైనల్ లో తలపడుతోంది. Christchurch క్రికెట్ టెస్ట్ లో ఈ వేళ ఆట రెండో రోజు ముగిసే సమయానికి భారత్ 6 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది.

NEW PRESIDENT VISIT - EZHIMALA UPDATES:

సాయుధ దళాలను బలోపేతం చేయడంలో సముద్ర సామర్థ్యాలను పెంపొందించడంలో భారతదేశం వేగంగా పురోగతి సాధిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు పేర్కొన్నారు. కేరళలోని కన్నూర్‌లో ఉన్న ఇండియన్ నేవల్ అకాడమీలో 2026 ఆటమ్ టర్మ్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ప్రసంగించిన రాష్ట్రపతి, దేశం తన స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటోందని నొక్కి చెప్పారు. భారతీయ నౌకానిర్మాణ కేంద్రాల్లో అత్యధిక సంఖ్యలో యుద్ధనౌకలు జలాంతర్గాములు రూపొందించబడి నిర్మించబడుతున్నాయని, ఇది స్వావలంబన పట్ల దేశం నిబద్ధతను, మన ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నైపుణ్యం కలిగిన కార్మికులు పరిశ్రమల సామర్థ్యాలపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఆమె అన్నారు. భారత నౌకాదళ

అధికారులుగా, క్యాడెట్లు మరింత స్వావలంబన కలిగిన భారతదేశం వైపు సాగే ప్రయాణంలో భాగమవుతారని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆమె క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

బైట్ ... ద్రౌపది ముర్ము

శిక్షణ సమయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆఫీసర్ ట్రైనీలకు పతకాలను ప్రదానం చేశారు. నేటి పాసింగ్ అవుట్ పరేడ్‌లో మొత్తం 427 మంది క్యాడెట్లు పాల్గొన్నారు, వీరిలో 69 మంది మహిళా క్యాడెట్లు విదేశాలకు చెందిన 18 మంది క్యాడెట్లు ఉన్నారు. ప్రపంచం అపూర్వమైన వేగంతో మారుతోందని పేర్కొన్న రాష్ట్రపతి, కొత్త సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని సముద్ర భద్రతను మారుస్తున్నాయని అన్నారు. పట్టభద్రులవుతున్న ట్రైనీలలో చాలా మంది యువతులు ఉండటం పట్ల రాష్ట్రపతి ప్రత్యేక సంతోషం వ్యక్తం చేశారు. వారిని ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, వారి ఉనికి యావత్ దేశానికి గర్వకారణమని అన్నారు. దృఢ సంకల్పం, ధైర్యం సామర్థ్యాలకు హద్దులు లేవని వారు నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ గవర్నర్ ఓం ప్రకాష్ మాథుర్, నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, దక్షిణ నావికా కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండెంట్ వైస్ అడ్మిరల్ అలోక్ ఆనంద్ పాల్గొన్నారు.

NSD

RIJIJU- PARLIAMENT SITTINGS

సోమవారం ప్రారంభం కానున్న నాలుగు రోజుల లోక్‌సభ సమావేశాల్లో ప్రభుత్వం ముఖ్యమైన బిల్లులను తీసుకురానుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, డిసెంబర్ 2 నుండి ప్రారంభమయ్యే రాజ్యసభ సమావేశాల్లో కూడా ఈ బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ప్రధాన రాజకీయ పార్టీల నేతలతో తాను చర్చలు జరిపానని, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి కూడా చేశానని ఆయన చెప్పారు. ప్రవేశపెట్టబోయే బిల్లులపై జరిగే చర్చల్లో అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతి పార్లమెంటు సభ్యుడు మనస్ఫూర్తిగా పాల్గొనాలని రిజిజు కోరారు.

NSD

JAISHANKAR DENMARK MEETING:

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే భారతదేశ ప్రయాణంలో డెన్మార్క్ ఒక ముఖ్యమైన భాగస్వామి అని విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు పేర్కొన్నారు. 5వ భారత్-డెన్మార్క్ జాయింట్ కమిషన్ సమావేశంలో తన ప్రారంభోపన్యాసంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ...'గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్' ద్వైపాక్షిక సంబంధాలకు ఒక విలక్షణమైన గుర్తింపును ఇచ్చిందని అన్నారు. ఈ సహకారం డెన్మార్క్ సామర్థ్యాలను భారతదేశ స్థాయిని, అభివృద్ధిని ఒకే వేదికపైకి తెస్తుందని ఆయన పేర్కొన్నారు. నీరు, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ గ్రీన్ షిప్పింగ్‌తో సహా వివిధ రంగాలలో ఇరు దేశాలు సహకరించుకుంటున్నాయని ఆయన తెలిపారు.

NSD

NAVYA 2.0- LAUNCH:

మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈరోజు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 'నవ్య' రెండో దశను ప్రారంభించనున్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి పాల్గొంటారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాఖండ్‌లో నిర్మించిన సక్షమ్ అంగన్‌వాడీ కేంద్రాలు పీఎం జన్మన్ కింద నిర్మించిన కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద శిక్షణ పొందిన అభ్యర్థులకు ధృవపత్రాలను పంపిణీ చేస్తారు.

NSD

KASHI TAMIL SANGAMAM 5.0:

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ నేటి సాయంత్రం వారణాసిలో కాశీ తమిళ సంగమం ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా పాల్గొంటారు. కాశీ తమిళ సంగమం 5.0 డిసెంబర్ 12 వరకు కొనసాగుతుంది. గొప్ప తమిళ కవి తత్వవేత్త తిరువళ్లువర్ రచించిన ప్రసిద్ధ గ్రంథం 'తిరుక్కురళ్' ఇతివృత్తంగా దీనిని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తమిళనాడుకు చెందిన 200 మంది విద్యార్థుల మొదటి బృందం నిన్న అర్ధరాత్రి వారణాసి

చేరుకుంది. రైల్వే స్టేషన్‌లో వారికి ఎర్ర తివాచీ పరిచి ఘనంగా సంప్రదాయ స్వాగతం పలికారు. బనారస్ సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబించేలా పూలవర్షం, పూలమాలలు సంప్రదాయ డమరుక వాయిద్యాల నడుమ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమిళనాడు నుండి వివిధ బృందాలలో దాదాపు 1,400 నుండి 1,500 మంది భక్తులు ప్రతినిధులు కాశీని సందర్శించే అవకాశం ఉందని, ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వారణాసి డివిజనల్ కమిషనర్ కె. విజయేంద్ర పాండియన్ తెలిపారు.

NSD

VP—PHULE

ఉప రాష్ట్రపతి - ఫూలే సామాజిక కార్యకర్త సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే తన జీవితాన్ని సామాజిక సమానత్వం, న్యాయం విద్య కోసం అంకితం చేశారని ఉప రాష్ట్రపతి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. మహాత్మా ఫూలేను మహిళా విద్యకు మార్గదర్శకుడిగా సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడిగా ఆయన అభివర్ణించారు. సమ్మిళిత సమానత్వ సమాజాన్ని నిర్మించడంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని రాధాకృష్ణన్ అన్నారు.

NSD

SHAH—PHULE

మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో జ్యోతిబా ఫూలేను సామాజిక విప్లవానికి మార్గదర్శకుడిగా అమిత్ షా అభివర్ణించారు. సమాజంలో మార్పు పురోగతిని తీసుకురావడానికి విద్యయే అత్యంత శక్తివంతమైన సాధనమని ఫూలే దృఢంగా విశ్వసించారని ఆయన పేర్కొన్నారు.

NSD

IFFI CONCLUDES:

తొమ్మిది రోజుల పాటు సాగిన 57వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (IFFI) ఈరోజు గోవాలో ముగియనుంది. చివరి రోజైన ఈవేళ 'ధురంధర్: ది రివెంజ్', 'హెల్త్ సెంటర్', 'ఆజాద్ భారత్' ఉత్సవ ముగింపు చిత్రంగా ఎంపికైన ఆంథోనీ చెన్ దర్శకత్వం వహించిన 'వీ ఆర్ ఆల్ స్ట్రేంజర్స్' ఈ నాలుగు చిత్రాలను ఈరోజు ప్రదర్శిస్తారు. ఈ సాయంత్రం పంజిమ్‌లోని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ముగింపు వేడుక జరగనుంది, ఈనెల 20న ప్రారంభమైన ఈ తొమ్మిది రోజుల వేడుకలో 86 దేశాల నుండి 150కి పైగా అంతర్జాతీయ చిత్రాలతో పాటు, ఇండియన్ పనోరమా విభాగంలో 18 భాషలకు చెందిన 76 చిత్రాలను ప్రదర్శించారు.

NSD

WOMEN'S HOCKEY:

భోపాల్‌లోని ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈరోజు జరగనున్న మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ 2026 ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, చైనాతో తలపడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ టైటిల్ పోరు రాత్రి 7 గంటలకు ప్రారంభం కానుంది. నిన్న సాయంత్రం జరిగిన రెండో సెమీఫైనల్‌లో మలేషియాపై 6-2 తేడాతో ఘనవిజయం సాధించి భారత్ ఫైనల్‌లోకి దూసుకెళ్లింది.

NSD

DAY CRICKET – STUMPS:

ఈరోజు క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్‌లో జరుగుతున్న రెండో క్రికెట్ టెస్టు రెండో రోజు ఆటలో న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 356 పరుగులకు ఆలౌట్ అయిన అనంతరం, ఆట ముగిసే సమయానికి భారత్‌ను 6 వికెట్ల నష్టానికి 116 పరుగులకు కట్టడి చేసి మ్యాచ్‌పై పట్టు బిగించింది. తొలి ఓవర్లోనే మాట్ హెన్రీ యశస్వి జైస్వాల్‌ను డకౌట్ చేయడంతో భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెఎల్ రాహుల్ 25 పరుగులు చేయగా, దేవదత్ పడిక్కల్ 21 పరుగులు చేశాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 17 పరుగులు, పంత్ 23 పరుగులు చేశారు.

NSD

KIREN RIJIJU

Parliamentary Affairs Minister Kiren Rijiju has said the government will bring significant legislative business in the Lok Sabha during its four day sittings which is to begin from Monday. Talking to media in New Delhi Mr Rijiju said these legislations will be further introduced in the sittings of Rajya Sabha beginning on 2nd of December. He said that he held discussions with the leaders of major political parties and has also appealed to all the political parties in this regard. Mr Rijiju also requested the leaders of all political parties and every Member of Parliament to engage wholeheartedly in the discussion on the bills to be introduced.

NEW PRESIDENT VISIT - EZHIMALA UPDATES:

President Droupadi Murmu today said that India is making rapid progress in strengthening its armed forces and enhancing its maritime capabilities. Addressing at the Passing Out Parade of Autumn Term 2026 at the Indian Naval Academy, at Kannur, Keralam, the President underscored that the Country is strengthening its indigenous defence capabilities. She said, a growing number of warships and submarines are being designed and built in Indian shipyards, reflecting the country's commitment to self-reliance and confidence in the capabilities of its engineers, scientists, skilled workers, and industry. The President pointed out that as officers of the Indian Navy, the cadets will be part of this journey towards a stronger and more self-reliant India. She took the salute of the cadets, and also presented medals to officer trainees who demonstrated outstanding performance during their training. A total of 427 cadets participated in today's Passing Out Parade, including 69 women cadets and 18 cadets from foreign countries. Observing that the world is changing at an unprecedented pace, the President said that new technologies are transforming the nature of warfare and maritime security. Although all the challenges that the future would bring could not be predicted, the cadets' training, adaptability, and commitment would prepare them to face them, she said. The President urged the cadets to continue learning and keep upgrading their knowledge and skills. The President expressed particular happiness at seeing many young women among the graduating trainees. Addressing them, the President said that their presence was a matter of pride for the entire nation. Keralam Governor Om Prakash Mathur, Chief of the Naval Staff Admiral Krishna Swaminathan, Flag Officer Commanding-in-Chief Southern Naval Command Vice Admiral Sameer Saxena, and Commandant, Indian Naval Academy, Vice Admiral Alok Anand, were present on the occasion.

JAISHANKAR DENMARK MEETING:

External Affairs Minister Dr. S. Jaishankar today said that Denmark is an important partner in India's journey towards becoming a developed nation by 2047. In his opening remarks at the 5th India-Denmark Joint Commission Meeting, Dr. Jaishankar said that the Green Strategic Partnership has given a distinctive character to bilateral relations. He said that this collaboration brings together Denmark's capabilities and India's scale and development. BYTE- S JAISHANKAR He said both countries are cooperating in various areas, including water, renewable energy, power and green shipping. The Minister said that cooperation in health, food processing, agriculture and science and technology has also strengthened bilateral ties. The External Affairs Minister welcomed the contribution of Danish companies in India and called for expanding their business presence and activities in both countries.Dr. Jaishankar appreciated Denmark's support in deepening the India-EU partnership, particularly for the conclusion of the India-EU Free Trade Agreement.

KASHI TAMIL SANGAMAM 5.0:

Vice-President C. P. Radhakrishnan will inaugurate the fifth edition of Kashi Tamil Sangamam in Varanasi this evening. Uttar Pradesh Chief Minister Yogi Adityanath and Union Education Minister Pralhad Joshi will also be present in the event. Kashi Tamil Sangamam 5.0 will continue until December 12. It is themed around Tirukkural, the celebrated work of the great Tamil poet and philosopher Thiruvalluvar."The first batch of 200 students from Tamil Nadu arrived in Varanasi late last night to participate in the event. They received a warm traditional welcome at the railway station, where a red carpet was laid out for them. The guests were greeted with flower showers, garlands and the traditional Damru performance, reflecting the cultural identity of Banaras. Varanasi Divisional Commissioner K. Vijendra Pandian said that around 1,400 to 1,500 devotees and participants from Tamil Nadu are expected to visit Kashi in different batches during the event and all arrangements are in place for it.

VP- PHULE

Vice President CP Radhakrishnan today paid tributes to social activist and reformer Mahatma Jyotirao Phule on his death anniversary. In a social media post, the Vice President said that Mahatma Jyotirao Phule dedicated his life to social equality, justice and education. He described Mahatma Phule as a pioneer of women's education and a tireless champion of the rights of the marginalised

sections of society. Mr Radhakrishnan said that Mahatma Jyotirao Phule's commitment to building an inclusive and equitable society continues to inspire generations. He added that Phule's ideals remain a guiding light in the country's pursuit of a just and progressive Bharat.

REV SHAH- PHULE

Union Home Minister Amit Shah has paid tributes to Mahatma Jyotiba Phule on his death anniversary today. In a social media post, Mr Shah described Jyotiba Phule as a pioneer of social revolution. He said that Mr Phule firmly believed that education was the most powerful means of bringing change and progress in society. The Home Minister said that by opening schools for girls, Mahatma Phule laid a strong foundation for women's education. He added that through the establishment of Satyashodhak Samaj, Mahatma Phule showed the path of harmony and equality.

DAY CRICKET – STUMPS:

In Cricket, New Zealand tightened their grip on the second Test after being bowled out for 356 in their first innings before reducing India to 116 for 6 at stumps on Day 2 at Hagley Oval in Christchurch today. India suffered an early setback as Matt Henry dismissed Yashasvi Jaiswal for a duck in the opening over. KL Rahul scored 25 while Devdutt Padikkal 21. Skipper Shubman Gill contributed 17 while Pant scored 23.